నమస్తే తెలంగాణ
# నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
3 జనవరి 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# విజయోస్తు 2024

కొంగొత్త ఆశలతో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టాం. ఎల్‌కేజీ నుంచి పీహెచ్‌డీ విద్యార్థులు, గ్రూప్ డీ నుంచి సివిల్స్ వరకు ప్రిపేరయ్యే అభ్యర్థులు ఇలా ఎవరైనా సరే గెలుపు సంవత్సరంగా మలుచుకోవాలనే ఆకాంక్షతో ఉంటారు. దీని కోసం సంవత్సరాలుగా పరిశ్రమిస్తుంటారు. కానీ కొందరినే విజయం వరిస్తుంది. ఇందుకు కారణాలెన్నో. చేసే పని, చదివే చదువు, ఆడే ఆట ఇలా ఏదైనా కావచ్చు ఫోకస్డ్‌గా ఉంటే సక్సెస్ మనదవుతుంది. అంతేకాకుండా అడుగడుగునా ఆటంకాలు ఎదురైనా, స్థిరచిత్తంతో, దృఢ సంకల్పంతో, పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తే కలగన్న జీవితం కళ్ల ముందుంటుంది. గత అనుభవాలతో కొత్త ఆలోచనలకు కార్యరూపం పెట్టడానికి ఇదే సరైన సమయం. ఏ పరీక్షలోనైనా విజయం వరించాలంటే ఒక్కటే మంత్రం 'హార్డ్‌వర్క్+స్మార్ట్‌వర్క్'. అకడమిక్ అయినా కాంపిటేటివ్ పరీక్ష అయినా కాన్సెప్ట్ బేస్డ్‌గా చదవాలి. ప్రామాణిక పుస్తకాలను చదవడం, రిపీటెడ్ రివిజన్ చేసుకోవడం, మాక్ టెస్టులు రాయడం, తప్పులను సరిదిద్దుకొని ముందుకెళ్లడమే సక్సెస్ సీక్రెట్. అనవసర ఆందోళనలు, పుకార్లు, సోషల్ మీడియాలో వచ్చే ఊహాజనిత వార్తలను పట్టించుకోకుండా కేవలం మీ లక్ష్యంపై దృష్టి పెడితే విజయం మీదే. విద్యార్థులకు, ఉద్యోగార్థులకు అందరికీ విజయం ప్రాప్తించాలని ఆశిస్తూ...



## నేషనల్ ఫిలిం అవార్డ్స్

- భారతీయ చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం అందజేసింది. 2021 సంవత్సరానికి పుష్ప: ది రైజ్‌లో నటనకు జాతీయ ఉత్తమ నటుడి అవార్డును అల్లు అర్జున్ సొంతం చేసుకున్నాడు. ఇక ఉత్తమ నటి అవార్డును ఆలియాభట్ (గంగూబాయి కాఠియావాడి), కృతిసనన్ (మిమి) సంయుక్తంగా అందుకున్నారు. 31 విభాగాల్లో ఫీచర్ ఫిల్మ్స్‌కు, 24 విభాగాల్లో నాన్ ఫీచర్ ఫిల్మ్స్‌కు, మూడు విభాగాల్లో రచనా విభాగానికి అవార్డులు లభించాయి. 2021 సంవత్సరానికి 281 ఫీచర్ ఫిల్మ్‌లు వివిధ విభాగాల్లో జాతీయ అవార్డుల కోసం స్క్రూటినీకి వచ్చినట్లు జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఉత్తమ చిత్ర విమర్శకుడు కేటగిరీలో పురుషోత్తమ చార్యులు (తెలుగు)కు అవార్డు దక్కింది.
- **ఉత్తమ నేపథ్య గాయకుడు:** కాల భైరవ (ఆర్‌ఆర్‌ఆర్–కొమురం భీముడో)
- **ఉత్తమ బాల నటుడు:** భావిన్ రబారి (చెల్లో షో– గుజరాతి)
- **ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం:** ఆర్‌ఆర్‌ఆర్ (రాజమౌళి)
- **ఉత్తమ సంగీతం (నేపథ్య):** కీరవాణి (ఆర్‌ఆర్‌ఆర్)
- **ఉత్తమ మేకప్:** ప్రీతీశీల్ సింగ్ డిసౌజా (గంగూబాయి కాఠియావాడి)
- **ఉత్తమ కాస్ట్యూమ్స్:** వీర్ కపూర్ (సర్దార్ ఉద్దమ్)
- **ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్:** సర్దార్ ఉద్దమ్ (దిమిత్రి మలిచ్, మన్సి ధ్రువ్ మెహతా)
- **ఉత్తమ ఎడిటింగ్:** సంజయ్ లీలా భన్సాలీ (గంగూబాయి కాఠియావాడి)
- **ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్** శ్రీనివాస మోహన్ (ఆర్‌ఆర్‌ఆర్)
- **ఉత్తమ ఆడియోగ్రఫీ (సౌండ్ డిజైనింగ్):** అనీష్ బసు (ఛైవిట్టు–మలయాళం)
- **ఉత్తమ ఆడియోగ్రఫీ (రీరికార్డింగ్):** సినోయ్ జోసెఫ్ (జుల్లి డిస్కర్డ్స్– బెంగాలీ)

## నోబెల్ అవార్డ్స్

### వైద్యశాస్త్రం

- కాటలిన్ కరికో (హంగేరి), డ్రూ వీస్‌మన్ (అమెరికా)లకు స్వీడన్‌లోని స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం అక్టోబర్ 2న ప్రకటించింది. ఎంఆర్‌ఎన్‌ఏ ఆధారిత కొవిడ్ వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడానికి సహకరించిన న్యూక్లియోసైడ్ బేస్ మాడిఫికేషన్స్‌ను ఆవిష్కరించినందుకు ఈ పురస్కారం దక్కింది

### భౌతికశాస్త్రం

- పియర్రీ అగోస్తిని (అమెరికా), ఫెరెన్స్ క్రౌజ్ (జర్మనీ), అన్నె ఎల్ హ్యులియర్ (స్వీడన్)లకు రాయల్ స్వీడిష్ అకాడమీ అక్టోబర్ 3న ప్రకటించింది. ఎలక్ట్రాన్ డైనమిక్స్‌లో కాంతి ఆటో సెకండ్ పల్స్ ఉత్పత్తిపై వేరుచేసిన ప్రయోగాలకు ఈ బహుమతి లభించింది.

### రసాయన శాస్త్రం

- అమెరికాకు చెందిన పరిశోధకులు మౌంగి బవెండి, లూయిస్ బ్రూస్, అలెక్సీ ఎకిమోవ్‌లకు క్వాంటం డాట్స్‌ను ఆవిష్కరించినందుకు లభించింది. ఈ అవార్డును రాయల్ స్వీడిష్ అకాడమీ అక్టోబర్ 4న ప్రకటించింది.

### సాహిత్యం

- నార్వే స్థానిక యాసలో నవలలు, గద్యాలు, నాటకాలు, చిన్న పిల్లల పుస్తకాల ద్వారా ఎన్నో అవ్యక్త భావనలకు వ్యక్త రూపం కల్పించే శైలి రచనలు చేసినందుకు జాన్ ఫోసెకు లభించింది. నోబెల్ లిటరేచర్ కమిటీ అక్టోబర్ 5న ఈ అవార్డును ప్రకటించింది.

### శాంతి

- ఇరాన్ మానవ హక్కుల కార్యకర్త నర్గీస్ మొహమ్మదీకి నార్వేజియన్ నోబెల్ కమిటీ అక్టోబర్ 6న ప్రకటించింది. ఇరాన్‌లో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చేస్తున్న పోరాటానికి ఈ పురస్కారం లభించింది.

### ఎకనామిక్స్

- అమెరికా ఆర్థిక శాస్త్రవేత్త క్లాడియా గోల్డిన్‌కు స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్స్ నోబెల్ అక్టోబర్ 9న ప్రకటించింది. లేబర్ మార్కెట్‌లో మహిళల ప్రాతినిధ్యం, స్త్రీపురుష వేతనాల్లో అసమానతలు, లింగ వివక్ష అనే అంశాలపై ఈమె చేసిన విస్తృత పరిశోధనకు ఈ పురస్కారం లభించింది.

**రౌండప్ 2023 పార్ట్-2**